

# రైతులకు అండగా ఉంటాం

– భూసమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని, మహేంద్రవాడ గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ముఖ్యఅతిథిగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతులకు అండగా నిలుస్తామని, రైతులకు సంబంధించిన భూ సమస్య ఏదైన పరిష్కార దిశగా అడుగులు వేస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్ల, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రచార ఆర్భాటంలో భాగంగా పట్టాదారు పాసుబుక్కు పై తన ఫోటోను ముద్రించడం, సర్వే రాళ్లపై తన ఫోటోలు వేయించుకోవడం తదితర చర్యల వల్ల ప్రజలు తమ ఆస్తులు ఏమవుతాయ అన్న ఆందోళన చెందారని అన్నారు. గతంలో జరిగిన రీ సర్వే, భూ సర్వేల్లో అనేక తప్పుదాలు జరిగాయని రైతులెవ్వరు ఆందోళన చెందవలసిన పనిలేదని, జరిగిన తప్పిదాలను సరిచేసి రైతులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. గ్రామసభలో భూ యజమాలు, ప్రజలు వారి వారి సమస్యలపై అధిక సంఖ్యలో దరఖాస్తుల సమర్పించారని, మొత్తం 122 దరఖాస్తులు వచ్చేయని, అందులో అత్యధికంగా విస్తీర్ణం హెచ్చుతగ్గులు, పాత సర్వే నెంబరు మార్పు వంటి వాటిపై అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని, రైతులు పెట్టుకున్న ప్రతి దరఖాస్తును పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని మండల తహసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవిన్యూ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా


కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,25 అక్టోబర్ 2024




# బెల్టు తీస్తున్నారు..!

## మద్యం వ్యాపారులు సిండికేట్



- అనుమతులు లేకుండా పెద్ద పెద్ద షెడ్లలో మద్యం తాగిస్తూ వ్యాపారం
- అక్కడక్కడ ఎంఆర్‌పికి మించి విక్రయాలు
- నౌకరు నామాలు కాకుండా అమ్మకాలు
- యధేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన
- మద్యం దుకాణాలు లేని ప్రాంతాల్లో అక్రమ మద్యం అమ్మకాలకు ఏర్పాట్లు
- స్థానిక పెద్దలతో మద్యం వ్యాపారుల మంతనాలు
- మండలాల్లో వ్యాపారుల ప్రైవేటు సైన్యం
- తాళ్ళరేవు, కాజులూరు సిండికేట్... బెల్టు తీసారు !





గ్రామాల్లో బెల్టు షాపులకు, కొత్తగా లాటరీలో మద్యం షాపులు తగిలిన వ్యాపారులు మద్యం బెల్టుకు తెర తీస్తున్నారు. లైసెన్స్‌డ్ దుకాణాలు లేనిచోట్ల కిళ్ళీ, కిరాణా షాపులు, టిఫిన్ సెంటర్లలో చాటుమాటుగా మద్యం అమ్మకాలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి ఎక్సైజ్ సిఐలతో పాటు, స్థానిక పెద్దలను కలుస్తున్నారు.తమ దుకాణాల నుంచి తెరచిన బెల్టుషాపులకు మద్యం సరఫరా, అమ్మకాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరుతున్నట్టు తెలిసింది... తాళ్ళరేవు ఎక్సైజ్ సిఐ పరిధిలోని కాజులూరు, తాళ్ళరేవు మండలాల్లోని మద్యం వ్యాపారులు సిండికేట్ అయ్యారు. లిక్కర్ షాపులు ఏర్పాటు చేయని గ్రామాల్లో బెల్టు అమ్మకాలకు తెరతీస్తున్నారు. ఇందుకోసం గ్రామాల వారీగా వేలంపాటలు నిర్వహించాలన్న యోచనలో వున్నారు. కేంద్రపాలిత ప్రాంతం యానాం వల్ల వీరికి తీవ్ర నష్టం ఏర్పడుతుంది. ధరలు తగ్గకపోవడం, యానాంలో ధరలు బాగా తక్కువగా ఉంటుండడం... గతంలో ఎవరు పడితేవారు యధేచ్ఛగా బెల్టుషాపులుసాగించారు.ఈ రెండు మండలాల వారికి తీవ్ర ఇబ్బందులు ఉన్నాయి. వ్యాపారం రోజూ రూ.70 వేల నుంచి లక్ష వరకే సాగుతుంది.దీంతో కట్టడికి సిండికేట్‌గా మారారు .పనిలో పని బెల్టుకు తెరతీసారు. గ్రామాల్లో మద్యం బెల్టులపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..

# అక్రమ బియ్యంపై డిడి విజయశాంతి విచారణ

– అదనంగా 1700 కేజీలు బియ్యం, చింతపండు అక్రమ నిల్వ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి ఏపీ గురుకుల బాలికల జూనియర్ కళాశాల నందు గురువారం ఎం పీపీ ఆకస్మిక తనిఖీలో వెలుగు చూసిన అక్రమ బియ్యం నిల్వ పై ఉన్నత అధికారులుకు ఫిర్యాదు చేయడం తో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గురువారం సాయంత్రంఈ మేరకు కళాశా లలో విచారణ చేపట్టారు. విద్యార్థినిలను విచారించగా విజయదశమి సెలవులు ముందే కళాశాల సిబ్బందితమతో బియ్యం వేరే గదిలోకి మోయించినట్లు తెలిపారు. అలానే ఎంపీపీ ఫిర్యాదుతో రెవెన్యూ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగాఅక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని విద్యార్థునులతోగది నుండి తుప్పల్లోకి సిబ్బంది మోయించినట్లు విద్యార్థులు విచారణలో తెలిపారు. ఈ నెలలో ఉండాల్సిన స్టాకు కాకుండా అదనంగా 34 బస్తాలు (1700 కేజీలు) బియ్యం అలానే 10 కేజీల చింతపండుఅక్రమంగా నిల్వ ఉంచి నట్లు డిడివిచారణ లో తేలింది. ఈ మేరకు ఐటిడిఏ పిఓకు నివేదికను అందజేస్తామని వారి ఆదేశాల మేరకు బాద్యులుపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిడి తెలిపారు. అలానే ఆశ్రమబాలికలు పాఠశాలను డిడి విజయశాంతి తనిఖీ చేశారు. విద్యార్థినిలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, రెవెన్యూసిబ్బంది,ప్రిన్సిపాల్ సలోని ఉన్నారు. ప్రభుత్వం గిరిజన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహారం సంబంధిత నిర్వాహకులు సక్రమంగా అంద చేయకుండా ఇలా పక్క దారి పట్టించివాటిని మార్కెట్లో అధిక ధరలకు విక్రయించి సొమ్ములు చేసుకుంటున్న నేపథ్యంలో గిరిజన విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలకు అందాల్సిన మెను సక్రమంగా అందకుండా ఇలా పక్క దారి పట్టడం పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గురుకుల కళాశాలలు, పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి విద్యార్థులు మెనూ పక్కదోవ పట్టుకుండా సక్రమంగా అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని బాద్యులపై తగిన చర్యలు చేపట్టాలని గిరిజన విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రాజీవ్ విగ్రహం తొలగింపు హేయమైన చర్య



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** పుల్లేటికుర్రు సెంటర్‌లో చాలా సంవత్సరాలు నుండి ఉంటున్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించడం హేమమైన చర్య అని అంబాజీపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లిన ఘనత రాజీవ్ గాంధీ దే అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించిన స్థానంలోనే యాదవిధిగా పెట్టాలని పుల్లేటికుర్రు గ్రామపంచాయతీ కార్యదర్శికి కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్లతో కూడిన పత్రాన్ని ఇచ్చారు. లేని పక్షంలో కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేసారు. విగ్రహం మార్పుచేయని పక్షంలో ఉద్యమం ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాచవరపు శివన్నారాయణ, మూలపర్తి మోహన రావు, నెల్లి వెంకటరమణ, అదుర్తి నారాయణమూర్తి, కడలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 26న రంపచోడవరంలో జాబ్ మేళా




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డిసి), జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 26వ తేదీ (శనివారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు రెండు కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఏపిఎస్ఎస్‌డిసి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి. రోహిణి తెలిపారు.

ఈ జాబ్ మేళాలో డైకిన్ , కేర్ ఫర్ యు అనే ప్రముఖ కంపనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. కాబట్టి జిల్లా పరిధిలో 18 సం.రాలు నుండి 35 సం.రాలు మధ్య ఉండి పదో తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూకు బయోడేటా, పాన్ కార్డు, ఆధార్ కార్డు, సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం రూ.10,000/- నుండి రూ.20,000 వరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లా పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ రోహిణి విజ్ఞప్తి చేశారు.మరిన్ని వివరములకు www.naipunyam. ap.gov.in లేదా 6304634447,9398338105 సెల్ నంబర్లులో సంప్రదించాలని సూచించారు.

# విలీన సమస్యలపై అమరావతి సచివాలయంలో వినతి

- మంత్రి చొరవతో మండల సమస్యలపై ప్రత్యేక దృష్టి
- పరిష్కార దిశగా మొదటి మెట్టు
- మువ్వా శ్రీనువాస్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** గత కొన్నిరోజుల క్రితం రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యా రాణికి ఎటపాక మండలం గ్రామానికి చెందిన అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీను వాస్ విలీన మండలాల సమస్యలపై మంత్రికి విన్నవించుకున్నారు.

ఆ నేపథ్యంలో గురువారం మంత్రి స్పందించి విలీన మండలాల్లో సమస్యలపై దృష్టి పెడతామని హామీ ఇవ్వడం జరిగింది అని, దీంతో అమరావతి నుండి మరల మంత్రి పిలుపు రావడంతో గురువారం అమరావతీ సచివాలయంలో గుమ్మడి సంధ్య రాణికి పలు సమస్య లు వివరించారు. మండలంలోని పాఠశాలల భవనాలు, విద్యార్థుల కష్టాలపై వివరించారు. గోదావరి వరదలు, బాధితుల కష్టాలు, పోలవరం పరిహారం చెల్లింపులో గందరగోళం వంటి అంశాలపై ఆయనకు చెప్పామన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలను విన్నవించారు.

ప్రస్తుతం నెలకొన్న సమస్యలు విద్యా,వైద్యం సమస్య పరిష్కరించాలని, ఎటపాక నుండి తురుబాక వరకు రోడ్డు పాడై గుంతలు, గుంతలుగా ఏర్పడి ఉందని, దానికి వెంటనే మరమత్తులు చేపట్టాలన్నారు. వ్యవసాయ సాగు, త్రాగునీటి కోసం ఇరిగేషన్ ఏర్పాటు చేయాలనీ, గిరిజనుల కోసం వ్యవసాయ బోర్లు, మోటార్లు మంజూరు చేయాలనీ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులను భర్తీ చేయాలని అమరావతి సచివాలయంలో విన్నవించుకున్నారు.

ఈ కార్యక్రమంలో జెట్పీటిసి గోడేటి రవికుమార్, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, రైతు నాయకులు మువ్వా రామ్ ప్రసాద్, గిరిజన విభాగం కార్యదర్శి ఉయికే ముత్తయ్య, ఎస్సి సేల్ కార్యదర్శి పసుపులేటి రాంబాబు, తెలుగు యువత అలవాలా ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీలు అందజేసిన మంత్రి కందుల దుర్గేష్



పెరవలి,మేజర్‌న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న నలుగురికివారి చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న వారికి అక్టోబర్ 24వ తేదీ గురువారం రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ రూ.13.58 లక్షలవిలువైన ఎల్వోసీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ వారికి సేవకుడిగా పని చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.నిడదవోలు నియోజకవర్గంలోని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న నలుగురికి గురువారం స్థానిక క్యాంపుకార్యాలయంలో రూ. 13.58 లక్షల ఆర్థికసాయం మంత్రి కందుల దుర్గేష్ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి అందజేశారు.ఇందులో భాగంగా నిడదవోలు మండలం పెండ్యాల గ్రామానికి చెందిన విప్పర్తి శ్రీనుకు రూ.1,08,600 విలువైన ఎల్ వోసీ పత్రం అందజేయగా నిడదవోలు మండలం తాడిమల్ల గ్రామానికి చెందిన సింగులూరి విజయలక్ష్మికి రూ. 5,00,000 విలువైన ఎల్ వోసీ పత్రం అందజేశారు.అదేవిధంగా పెరవలి మండలం ఖండవల్లి గ్రామానికి చెందిన గంటా నాగ వెంకట సుబ్రహ్మణ్యంకు రూ.1,50,000/- పెరవలి మండలం కానూరు గ్రామానికి చెందిన వీరమల్లు రాంబాబుకు రూ.6,00,000/-లువిలువైన ఎల్ వోసీ పత్రం అందజేత మంత్రి కందుల దుర్గేష్ అందజేశారు. ఇవే గాక అనారోగ్యంతో బాధపడుతున్న చాలా మంది పేద వర్గాలకు చెందిన ప్రజలకు ఇప్పటికే సీఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించిన ఎల్ వోసీ పత్రాలు స్వయంగా అందజేయడం జరిగిందన్నారు.ఆరోగ్య పరంగా ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వం ఎప్పుడు ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని, కష్టకాలంలో ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వ అధినేతలు సీఎం, డిప్యూటీ సీఎం,మంత్రి కందుల దుర్గేష్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# మనుషుల అక్రమ రవాణానునిరోదించడం అందరి భాద్యత

– ప్రజ్వల ఎన్జీవో ప్రతినిధులు సిడిపిఓ శ్రీలక్ష్మి




**పెరవలి, మేజర్ న్యూస్ :** మనుషుల అక్రమ రవాణాని నిరోధించడం అందరీ బాధ్యత అని పెరవలి సిడిపిఓ శ్రీ లక్ష్మి అన్నారు. మనుషుల అక్రమ రవాణా పైన అవగాహనా కార్యక్రమం అక్టోబర్ 24 వ తేదీ గురువారం పెరవలి సిడిపిఓ ఆఫీస్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ను ఉద్దేశించి ప్రజ్వల ఎన్జీవో కోఆర్డినేటర్ శ్రావ్య శృతి మాట్లాడుతూ మనుషుల అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉంది, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీనికి గురి అవుతున్నారు, ప్రతి ఒక్కరు దీని పైన అవగాహనా కలిగి ఉండాలని ముక్యంగా ఉద్యోగం, సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారు అని అన్నారు. ప్రతి మహిళ తమ పరిధిలో ఉన్న వారికి అవగాహనా కల్పించి రక్షించాలని అన్నారు. ఈ అక్రమ రవాణాకు మరియు లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 28 సంవత్సరాలుగా పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిషు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యా శాఖ, న్యాయ శాఖల సమన్వయముతో ఇప్పటి వరకు 28200 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగింది. సిడిపిఓ శ్రీలక్ష్మి మాట్లాడుతూ సమాజం లో జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టడంలో అందరు భాగస్వామ్యం కావాలి అని మరియు ప్రతి గ్రామలలో కమ్యూనిటీ విజిలెంట్ గ్రూప్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా అందరు అప్రమతంగా ఉంటారని అన్నారు. అక్రమ రవాణాకు గురి అయినా పిల్లలను శ్రమ దోపిడీ, అవయవాల దోపిడీ మరియు లైంగిక దోపిడీ కి గురి అవుతున్నారు.నేటి కాలంలో యువత మొబైల్ ఇంటర్నెట్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు.

అనుమానస్పద వ్యక్తుల నుండి మెసేజ్ గాని కాల్స్ గాని వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని గురి అయిన సందర్భాలలో 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలి అని అన్నారు. ప్రజ్వల ఎన్జీవో కోఆర్డినేటర్ శ్రావ్య శృతి మాట్లాడుతూ గ్రామం పరిధిలో అవగాహనా కల్పించి జాగ్రత్త గా ఉండాలని చెప్పారు. ఈ లైంగిక వ్యాపారానికి పేద, మధ్య తరగతి, మారుమూల గ్రామాల యువతులను ఉద్యోగం, సినిమా అవకాశాలు, డబ్బు ఆశ తో మభ్యపెట్టి తీసుకెళ్లి వ్యభిచార గృహలకు అమ్ముతున్నారు, అక్కడ వారు చాలా దుర్భర స్థితిలో చనిపోతున్నారు. ఈ శిక్షణలో అంగన్వాడి టీచర్లకి లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రజ్వల ,అసిస్టెంట్ కోఆర్డినేటర్స్ , శివ కుమార్, అనిల్ కుమార్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి గొడౌన్‌లో త్రాచుపాము



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** కొబ్బరి గొడౌన్‌లో ఓ త్రాచుపాము ప్రవేశించి అక్కడ ఉన్నవారందరిని బయపెడుతూ హల్ చల్ చేసింది. మాచవరంలో ప్రకాష్ ట్రేడర్స్‌కు చెందిన కొబ్బరి గొడౌన్‌లో త్రాచుపాము కొబ్బరి కాయల్లో బుసలు కొడుతూ అక్కడ పనిచేసే కొబ్బరి కార్మికులను భయభ్రాంతాలకు గురిచేసింది. దాంతో భీమనపల్లికి చెందిన స్నేక్ క్యాచర్ గణేష్ వర్మకు వారు సమాచారం ఇచ్చారు. వర్మ పామును చాకచక్యంగా పట్టుకుని ప్లాస్టిక్ డబ్బాలో బంధించి జనసంచారం లేని ప్రాంతంలో వదిలిపెట్టారు.

## కృపా గాస్పెల్ చర్చి ఆధ్వర్యంలో పేదలకు దుస్తువులు పంపిణి




ఎటపాక, మేజర్ న్యూస్ : కృపా గాస్పెల్ చర్చి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో గల నాలుగు మండలాల్లో, ఒక్కొక్క మండలంలో ఒక్కొక్క రోజు సువార్త క్యాంప్‌ను నిర్వహించడం జరిగింది. క్యాంప్ నిర్వహించిన ప్రతి మండలంలో కృపా గాస్పెల్ చర్చి పాస్టర్ ఉయిక పిటర్ సింగయ్య నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు, చీరలు, చిన్ని పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నాలుగు మండల చర్చి పాస్టర్‌లు ప్రభు భీమయ్య, దివ్య కుమార్, గబ్రియేల్, జాన్ పాల్ శేఖర్, జాన్ తరుణ్, మోహన్, ప్రేమ కుమార్, సంతోష్, రాజేష్, సంఘ సభ్యులు, యువత పాల్గొన్నారు.

## సురక్షితమైన వాతావరణంలో దీపావళి జరుపుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా ఎటువంటి ప్రమాద సంఘటనలు చోటు చేసుకోకుండా సురక్షితమైన వాతావరణంలో దీపావళి జరుపుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను కోరారు. గురువారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.. జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, అదనపు ఎస్పీ ఎం.జే.వీ.భాస్కరరావులతో కలిసి వివిధ శాఖల అధికారులతో ఈ నెల అక్టోబర్ 31న జరుపుకోనున్న దీపావళి పండుగ ఏర్పాట్ల పర్యవేక్షణపై అన్ని మున్సిపాలిటీ కమిషనర్లు, అన్ని మండలాల తహశీల్దార్లు ఎంపీడీవోలతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ జిల్లాలో గత ఆగస్టు, సెప్టెంబర్ నెలలో జరిగిన వినాయక చవితి, దసరా పండుగలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా నిర్వహించామని, ఇందుకు వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో చేపట్టిన చర్యలేనని ఆయన గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో వచ్చే ఈ నెల 31వ తేదీన జరుపుకోనున్న దీపావళి పండుగ సందర్భంగా అన్ని ముందస్తు జాగ్రత్తలతో కూడిన పటిష్టమైన చర్యలు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా అగ్ని మాపక శాఖల ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక పోస్టర్ ను రూపొందించి బాణాసంచా షాపుల వద్ద ప్రదర్శించాలని జేసీ అధికారులకు స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ఎవరూ బాణాసంచా తయారీ, నిల్వ కేంద్రాలు నిర్వహించకుండా రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖలు నిశితమైన నిఘా, ఉమ్మడి తనిఖీలు నిర్వహించాలన్నారు. అలాగే అనుమతులు పొందిన కేంద్రాలు అన్ని ప్రామాణిక జాగ్రత్తలు తప్పని సరిగా పాటించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. దీపావళి పండుగ ముందు మూడు రోజులు పాటు మాత్రమే బాణాసంచా విక్రయాలను, నిర్దిష్ట వేళల్లో అనుమతించాలని, ఇందుకు సురక్షితమైన, బహిరంగ ప్రదేశాలను ఈ నెల 25న లోపున గుర్తించి, తాత్కాలిక అనుమతులు జారీ చేయాలని సూచించారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవో, డీఎస్పీ, ఫైర్ ఆఫీసర్, మండల స్థాయిలో తహశీల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఫైర్ సిబ్బంది అనువైన, సురక్షితమైన మైదానాలను పరిశీలించి, విక్రయ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించాలన్నారు. భద్రత కొరకు బాణాసంచా విక్రయ కేంద్రాల నడుమ కనీసం 3 మీటర్ల దూరం ఉండాలని, ఈ కేంద్రాల్లో అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజన్లు సులువుగా సంచరించేందుకు వీలుగా 6 మీటర్ల వెడల్పు మార్గం తప్పని సరిగా ఉండాలని సూచించారు. అన్ని విక్రయ కేంద్రాల వద్ద అగ్నిమాపక పరికరాలు, నీటి డ్రమ్ములు విధిగా ఉండేలా చూడాలన్నారు. పెంకు చిచ్చుబుడ్లు వంటి నిషేధిత బాణా సంచా ఐటమ్‌లను, శబ్ద, వాయు కాలుష్యం కలిగించే వస్తువులను విక్రయించకుండా పర్యవేక్షించాలన్నారు. బాణాసంచా విక్రయదార్లు అధిక ధరలతో వినియోగదారులను దోచుకోకుండా వాణిజ్యపన్నులు, లీగల్ మెట్రాలజీ అధికారులు ఎం.ఆర్.పి. ధరలు కచ్చితంగా అమలయ్యేట్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. విక్రేతలు పన్నులు ఎగవేయకుండా వాణిజ్య పన్నులశాఖ వద్ద నమోదు పొందిన షాపులను మాత్రమే అనుమతించాలన్నారు. విక్రయకేంద్రాల్లో బాలకార్మికులను పనిలో పెట్టుకోరాదని అమ్మకం దారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. అన్ని బాణాసంచా కేంద్రాల వద్ద అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్ లు సిద్దంగా ఉంచాలని, సమీప ప్రాంతాల్లోని ఆసుపత్రులలో అత్యవసర సేవలు అందుబాటులో ఉండేట్లు చూడాలని ఆయన తెలిపారు. అక్రమ బాణాసంచా తయారీ, నిల్వ కేంద్రాలను నిరోధించేందుకు రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖలు సమన్వయంతోపనిచే యాలన్నారు. వివిధ శాఖల ఉమ్మడి తనిఖీలతో పాటు, అక్రమ బాణాసంచారీ తయారీకి పాల్పడేవారిపై ఐపిసి ప్రకారం తిసుకొనే చర్యలు, విధించే శిక్షలను అందరికీ తెలియజేయాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణ రావు, కాకినాడ, పెద్దాపురం ఆర్‌డీవోలు ఎస్.మల్లిబాబు,జిల్లా అగ్ని మాపక అధికారి వి.సుబ్బారావు,డీఎం అండ్ హెచ్వో డా. జే.నరసింహ నాయక్, డీపీవో వి.రవికుమార్,ఎంహెచ్వో డా.పృథ్వీచరణ్, పోలీస్, కార్మిక, కమర్షియల్ టాక్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విపత్తు నిర్వహణ తదితర శాఖల అధికారులు, అన్ని మండలాల ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం బస్తాలు

- ఎంపీపీ కళాశాల తనిఖీలో లెక్చరర్ క్వార్టర్స్‌లో భారీ స్థాయిలో దాచి ఉంచిన బియ్యం బస్తాలు
- తనిఖీలో భాగంగా అక్రమ బియ్యం బస్తాలు పక్క దోవ పట్టించేందుకు విద్యార్థునులతో తుప్పల్లోకి మోయించిన కళాశాల సిబ్బంది



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి ఏపీ గురుకుల బాలికల జూనియర్ కళాశాల నందు స్థానిక ఎంపీపీ గోము వెంకటలక్ష్మి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల భోజనశాలను, స్టాక్ రూమును పరిశీలించారు. స్టాక్ పై తనకు వచ్చిన అనుమానం మేరకు చుట్టుపక్కల ప్రదేశాలు పరిశీలించగా లెక్చరర్ కోటర్లో భారీ స్థాయిలో బియ్యం బస్తాలు ఆచుకీ కనిపించింది. ప్రిన్సిపాల్ ను గది తెరవమని ఎంపీపీ కోరగా లెక్చరర్ సెలవు పై వెళ్లారని చెప్పి వెనుక నుండి బస్తాలను పిల్లల సహాయంతో తుప్పల్లోకి తరలించారు. ఎంపీపి వెంకలక్ష్మి ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసి స్థానిక రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో రెవెన్యూ అధికారులు కళాశాలకు చేరుకొని తనిఖీలు నిర్వహించారు. అలానే ఈ విషయంపై ఎంపీపీ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి కళాశాలకు చేరుకొని అక్రమ బియ్యం బస్తాలు నిల్వ పై విచారణ చేస్తున్నారు.

## జనవాసాల నడుమ మద్యం దుకాణం వద్దంటూ ఆందోళన



ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ : ప్రశాంతమైన జనవాసాల నడుమ మద్యం దుకాణం నిర్వహించవద్దని స్థానికులుఆందోళన చేపట్టారు. గురువారం ఏలేశ్వరం నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతపైలా సత్యనారాయణ ఆందోళన కారులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మద్యం పాలసీ చేపట్టినప్పుడు సుమారు ముపై మంది మహిళలు మద్యం దుకాణాలు ఇళ్ల మధ్యలో ఉన్నాయ్ అంటూ సంతక సేకరణ చేస్తే ఆ ప్రదేశాలలో మద్యం దుకాణాలు నిలుపుదల చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం మహిళా పక్షపాతని ఆయన గుర్తు చేశారు. ప్రజలు ఎన్ని మార్లు ఉద్యమాలు చేస్తున్న అధికారులకు చీమకుట్టినట్టైనా లేదని అన్నారు. 15వ వార్డ్ లో జనావాసాల మధ్య నూతనంగా ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణాలను నిలుపుదల చేయకుంటే వామపక్ష పార్టీలు, ప్రజల మద్దతును కూడగట్టుకుని ఆందోళనకారులతో ఉద్యమానికిన దుంబిగిస్తామని ఆయన హెచ్చరించారు. మహిళలు ప్రజా ఆందోళన మొదలు పెట్టిన దగ్గర నుండి వారికి మద్దతుగా వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన 15వ వార్డు కౌన్సిలర్ సామంతుల సూర్య కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకుడు జామి ఆదినారాయణ, స్థానిక ప్రజలు, మహిళలు మాట్లాడుతూ ఇళ్ల మధ్యలో మద్యం షాపుల వల్ల నివాసముంటున్న మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడతాం అంటూ ఎన్ని మార్లు అధికారులకు మొరపెట్టుకున్న వారి తీరు మారటం లేదని ఇదిలానే కొనసాగితే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామంటూ హెచ్చరించారు.

## సైబర్ ప్రోలాక్ పాస్టర్‌ను ఆవిష్కరించిన ప్రత్తిపాడు సిఐ




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** స్పార్క్ ఫౌండేషన్ సైబర్ ప్రోలాక్ పాస్టర్ ను ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పారావు చేతుల మీదగా గురువారం ఆవిష్కరించారు. స్పార్క్ ఫౌండేషన్ మరియు ప్రకృతి పరిరక్షణ సంస్థ కలిసి నిర్వహిస్తున్న సైబర్ ప్రోలాక్ హ్యాక్ కాంక్లేవ్ అవగాహన సదస్సును నవంబర్ 1న శుక్రవారం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ ఏలేశ్వరం ఉదయం 9:00కు అవగాహన సదస్సు నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతలుగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే పరుపుల సత్య ప్రభా రాజా ,పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు. స్పార్క్ ఫౌండేషన్ చైర్మన్, ఎథికల్ హ్యాకర్ సాయి సందీప్, ప్రకృతి పరిరక్షణ సంస్థ ఫౌండర్ డాక్టర్ ఎస్ విజయ్ బాబు పాల్గొంటారు, ఈ కార్యక్రమంలో రియల్ టైం సైబర్ దాడులపై అవగాహన సైబర్ దాడిలను నుండి మహిళలు ఎలా రక్షణ పొందాలి మరియు రియల్ టైం హ్యాకింగ్ పై ఆ రోజు సాయి సందీప్ సెమినార్ ఇవ్వనున్నారు .ఈ కార్యక్రమంలో స్కూలు కాలేజ్ విద్యార్థులు, ఏలేశ్వరంలో ఉన్న గ్రామస్తులు అందరూ కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే అన్ని డిపార్ట్మెంట్లు వారు కార్యక్రమానికి ఆహ్వానితులే అని డాక్టర్ విజయ్ బాబు మరియు స్పార్క్ చైర్మన్ సాయి సందీప్ పిలుపు ఇచ్చారు, స్థానిక ఎస్సై రామలింగేశ్వరరావు చేతుల మీదగా కూడా ఏలేశ్వరం పోలీస్ స్టేషన్‌లో పాస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అనుసూరి నాగేశ్వరరావు, స్పార్క్ కోఆర్డినేటర్ రవి కిరణ్,ప్రకృతి పరిరక్షణ సంస్థ సభ్యులు సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు తీస్తున్నారు...!
# మద్యం వ్యాపారులు సిండికేట్

**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** 'పచ్చని పల్లెలే... ప్రగతికి పట్టుకొమ్మలు' అనే నానుడి ఏళ్ళుగా ప్రచారంలో ఉంది. కానీ కాకినాడ జిల్లాలో కాజులూరు, తాళ్ళరేవు మండలాల్లోని గ్రామాల్లో పచ్చని పల్లెల్లో బెల్ట్ చిచ్చు ఆందోళనకు గురిచేసేలా వుంది. ఎక్సైజ్ శాఖ ఆదేశాల ప్రకారం వైన్‌షాపుల నిర్వాహకులు నిబంధనల ప్రకారం మద్యం విక్రయించాలి. అలాంటిది ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ వైన్‌షాపు నిర్వాహకులు సరికొత్త బెల్ట్ దందాకు తెరలేపారు. రెండు మండలాల్లో కలిపి పది షాపులు మద్యం విక్రయిస్తున్నాయి. ఆయా షాపుల నుంచి నిత్యం గ్రామాల్లోని బెల్ట్‌షాపులకు యధేచ్ఛగా మద్యం సరఫరాకి అన్ని ఏర్పాట్లు సిండికేట్‌గా పూర్తిచేశారు. రెండు మండలాల్లో 40 వరకూ బెల్ట్‌నిర్వహణకి ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**సీక్రెట్‌గా సిండికేట్..** తాళ్ళరేవు, కాజులూరు మండల కేంద్రంలోని వైన్‌షాపుల రూటే సపరేటు అన్న చందంగా తయారైంది. పేరుకు మాత్రం రిటైల్‌గా ఎంఆర్పీకే మద్యం విక్రయాలు జరుగుతున్నట్లుగా కనిపిస్తుంది. కానీ అసలు కథ ఇక్కడే మొదలవుతుంది. వారంరోజుల ముందే రెండు మండల కేంద్రంలో ఉన్న పది వైన్‌షాపుల నిర్వాహకులు సిండికేట్‌గా మారారు. మండలంలో ఉన్న గ్రామాలను షాపునకు ఇన్ని గ్రామాల చొప్పున లక్కీ డ్రా రూపంలో పంచుకోవడం లేదా మొత్తం సిండికేట్ చేతులమీదుగా నడపడం అన్నది వీరి మధ్య నడుస్తున్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు సైన్యం ఏర్పరచుకుని యానం నుంచి వస్తున్న వాహనచోదకులపై జులుం చేయడం, వారిపై బెదిరింపులకు దిగడం లాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

**నిబంధనలకునీళ్ళు..** దుకాణాలు ఏర్పాటు చేసి పట్టుమని వారంరోజులు కాకుండానే నిబంధనలకు నీళ్ళొదిలేసారు. ఇకపై పరిస్థితి ఎలా ఉంటుందో అనే చర్చకు తెరతీసారు. వాస్తవానికి మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి ఇంటికి పట్టుకొని పోయేలా అమ్మకాలు మాత్రమే చేసేలా ఎక్సైజ్ అనుమతులు ఉన్నాయి.

కానీ కాకినాడ నగరం, రూరల్‌లోని కొన్ని షాపుల్లో పర్మిట్ రూములకు అనుమతులు లేకుండా పెద్ద పెద్ద షెడ్లలో సిట్టింగ్ ఏర్పాటుచేసి, మందుబాబులకు చికెన్ కర్రీ కూడా అందిస్తూ యధేచ్ఛగా నిబంధనలు కాలరాస్తున్నారు. అద్దె ఎక్కువైనా షాపుకంటే ఖాళీ ప్రదేశం ఎక్కువగా ఉన్నచోటునే ఎంచుకుంటున్నారు.

**నియమాల ఉల్లంఘన..** ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ మద్యం షాపుల నియమావళి 2024లోని 24వ నిబంధన ప్రకారం గుడికి, బడికి, 30 పడకలు పైబడిన ఆసుపత్రులకు 100 మీటర్లలోపు, జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల లోపు మద్యం దుకాణాలు ఉండకూడదు. 20 వేలలోపు జనాభా ఉన్న గ్రామాల విషయంలో దూరాన్ని 220 మీటర్లుగా పరిగణిస్తారు. హైవేలకు పక్కన కూడా మద్యం దుకాణాలు వెలుస్తున్నాయి. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో హైవేల విషయంలో వెసులుబాటు ఉంది. దానిని చూపించి కార్పొరేషన్ పరిధి అవతల కూడా మద్యం దుకాణాలను హైవేల పక్కనే పెట్టేస్తున్నారు. ప్రస్తుతం షాపుల తనిఖీలు జరుగుతున్నాయి. నిబంధనలు పాటిస్తేనే రెండేళ్ళకు లైసెన్సు జారీ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజు అధికారులు 31వ తేదీ తరువాత నిబంధనలకు లోబడి విధులు నిర్వహిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు, కాకినాడ ఎస్‌డిపివో రఘువీర్ విష్ణు పర్యవేక్షణలో, గురువారం కాకినాడ పట్టణంలోని బాలాజీ చెరువు సెంటర్ వద్ద ఉన్న టీటీడీ కళ్యాణ మండపం నందు ట్రాఫిక్-1 మరియు ట్రాఫిక్-2 ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్, డి.రామారావు మరియు 1వ పట్టణ లాఅండ్ఆర్డర్ పిఎస్ సిఐ ఎం.నాగదుర్గారావు సంయుక్తంగా నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ నేరముల గురించి మరియు ట్రాఫిక్ నిభందనలు గురించి మరియు రోడ్ యాక్సిడెంట్లను నిర్మూలించాలనే ఉద్దేశంతో అవగాహనా కార్యక్రమమును, కాకినాడ టౌన్ నందు ఉన్న ఆటో యూనియన్ సభ్యులకు మరియు ఆటో డ్రైవర్‌లకు అవగాహనా సదస్సును నిర్వహించి అనంతరం పోలీస్ అమరవీరుల దినోత్సవం-2024 భాగంగా ర్యాలీని నిర్వహించడం అయినది.ఈ కార్యక్రమములో ఆటో డ్రైవర్స్ అందరు తప్పనిసరిగా లైసెన్సు మరియు వాహనానికి సంబంధించి అన్ని రికార్డ్స్ కలిగి ఉండాలని, ఆటో నడిపేటప్పుడు తప్పని సరిగా యూనిఫామ్ ధరించాలని, అదేవిధంగా ప్యాసింజర్ ఆటోలో ముగ్గురు కన్నాఎక్కువగా మందిని తీసుకువెళ్లరాదని, ఆటో డ్రైవరుకి ఇరువైపులా మరియు ఆటోకి వెనక భాగంలో డోర్ తీసి ప్రయాణికులను కూర్చో పెట్టరాదని, పరిమితికి మించి తీసుకుని వెళ్లరాదని, మరియు ప్రయాణికులతో మర్యాదగా మాట్లాడాలని, స్కూల్ పిల్లల్ని తీసుకు వెళ్లే ఆటోలో ఆరుగురు మించి తీసుకువెళ్లకూడదని, స్కూల్ పిల్లలు బ్యాగ్స్, క్యారేజెస్ ఆటోకి ఇరువైపులా వ్రేలాడదీస్తూ ప్రయాణించరాదు అని, ట్రాఫిక్ రూల్స్ అందరూ తప్పనిసరిగా పాటించాలని మరీ ముఖ్యంగా అసాంఘిక కార్యక్రమాలు మీ దృష్టికి వచ్చినట్లు అయితే వెంటనే, 112 కి కాల్ చేసి చెప్పాలని, ముఖ్యముగా త్రాగి ఆటోలని మరియు ఇతర వాహనాలు నడపరాదని, కోర్ట్ వారు,జైలు శిక్ష మరియు భారీ జరిమానా (రూ. 10,000/-)విధించటం జరుగుతున్నదని, సైబర్ నేరాలపైనా మరియు ఆన్లైన్‌లో జరుగుతున్నా మోసాలగురించి అవగాహన కల్పించారు. తదుపరిఆటోడ్రైవర్స్‌తో పోలీస్ అమరవీరుల దినోత్సవం-2024 సంబంధించి ర్యాలీని నిర్వహించడం అయినది.

## 25న గవర్నమెంట్ ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని గవర్నమెంట్ ఐటిఐ కళాశాల, బొమ్మూరు,ప్రాంగణంలో ఈ నెల 25వ తేదీన "జాబ్ మేళ" నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్ కళాశాల ప్రిన్సిపాల్ రాధ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో 3 ప్రముఖ కంపనీలు హాజరుకానున్నాయని ఆయన తెలిపారు.వీటిలో గల వివిధ ఉద్యోగాలలో పనిచేయడానికి ఐటిఐ, డిప్లొమా,బిటెక్-ఎలక్ట్రికల్/ మెకానికల్,యం బిఏ పూర్తి చేసిన19నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల వారు అర్హులని ఆయన వివరించారు. ఆరోజున నిర్వహించే "జాబ్ మేళా"కు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ,తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా వెబ్‌సైట్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి సదరు " జాబ్ మేళా" కు రెజ్యూమెలతో పాటు ఆధార్, ఇతర సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో, సిద్ధపడి ఈనెల 25వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు గవర్మెంట్ ఐటిఐ కళాశాల, బొమ్మూరు, వద్దకు రావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్ ,జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ కళాశాల ప్రిన్సిపాల్‌రాధ కృష్ణ తెలిపారు. మరిన్ని వివరాలకు "7396740041, 9063648365" నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## రక్తదానంతో ప్రాణదానం



కొవ్వూరు, మేజర్ న్యూస్ : రక్తదానం చేయుట వలన నిండు ప్రాణాలను రక్షించుకోగలమని కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు వందమంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని ఇచ్చారు.

ఈ సందర్భంగా డి.ఎస్.పి దేవకుమార్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో రక్తం అందక ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారు అన్నారు. ప్రతి వ్యక్తి రక్తదానం చేయటం వలన ఎందరో ప్రాణాలను కాపాడుకోగలమన్నారు. రక్తదానం కార్యక్రమంలో పాల్గొని రక్తం ఇచ్చిన వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.విశ్వం కొవ్వూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ బాబు, కొవ్వూరు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ కే. శ్రీహరి, గోపాలపురం సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్రావు , ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ సాయికిరణ్, కొవ్వూరు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు దేగల రాము, గంగు మల్ల స్వామి,తదితర పోలీస్ సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై అవగాహనా సదస్సు



**రాజమండ్రి, మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో వి.ఎల్.పురం చైతన్య జూనియర్ కళాశాలలో చైల్డ్ క్యాన్సర్‌పై అవగాహనా సదస్సు జరిగింది. ముఖ్య అతిధిగా మాట్లాడిన చంద్రకళ సూపర్ స్పెషాలిటీ సర్జికల్ క్యాన్సర్ అంకాలజిస్ట్ డాక్టర్ పట్నాల విశ్వనాథ్ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన శైలియే మన దేశంలో క్యాన్సర్ పెరగడానికి కారణం అవుతోందని విశ్లేషణాత్మకం గా ఆడియో, వీడియోలతో విద్యార్థులకు వివరించారు. చిన్న పిల్లలు సెల్‌ఫోన్ వాడకం వలన రేడియేషన్ మూలంగా చిన్న వయస్సులోనే క్యాన్సర్ బారిన పడుతున్నారని అన్నారు.

7 రకాల క్యాన్సర్‌లను నివారించగల హెచ్.పి.వి. వ్యాక్సిన్‌ని చిన్న వయస్సులో ఇవ్వడం ద్వారా క్యాన్సర్‌ని అరికట్టవచ్చని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన క్లబ్ అధ్యక్షులు మద్దుల వి.ఎస్. శ్రీరామ గుప్త మాట్లాడుతూ మా క్లబ్ ద్వారా ప్రతి నెల ఏదో ఒక కాలేజి లేదా స్కూల్ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చైతన్య కాలేజి ఏజీఎం కె.గోవింద రాజు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం వారు ఇటువంటి అవాగాహనా సదస్సు మా కాలేజ్‌లో ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో చైతన్య ప్రిన్సిపాల్ లక్ష్మణ్, క్లబ్ అడ్మిన్ గ్రంధి వసంత కుమారి, కార్యదర్శి వెన్న కుమార స్వామి, ట్రెజరర్ ఉలగంటి రాఘవరావు, క్లబ్ మాజీ అధ్యక్షులు మోటమర్రి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవరం గ్రామానికి ట్రాన్స్‌ఫార్మర్ ఇప్పించిన ఎమ్మెల్యే శిరీష దేవికి ధన్యవాదాలు- దానే రాజు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి జిల్లా ఎటపాక మండలం కృష్ణవరం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు దానే రాజు, బొల్ల పుల్లయ్య రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ కి దృష్టికి తీసుకెళ్లగా ఆమె తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సింగిల్ ఫేస్ కరెంటు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది.

ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ శాఖ అధికారులు గురువారం అమర్చడం జరిగింది. ఆ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినందుకు గాను ఎమ్మెల్యే కి కృష్ణవరం గ్రామస్తులు పొలమంచి తమ్మయ్య, చిచ్చడి రాజు, మల్లికార్జున్, రమేష్, ఇరప నాగరాజు, సోయం రాంప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీరామమూర్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి



అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఇటీవల అంబాజీపేటలో సతీవియోగంతో బాధపడుతున్న వైఎస్సార్సీపీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి గంటి శ్రీరామమర్తిని మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి పరామర్శించారు. శ్రీరామమూర్తి భార్య బాలా త్రిపుర సుందరి చిత్ర పటం వద్ద నివాళ్లర్పించి, రెండు నిమషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గంటి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. మాజీ సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, పార్టీ నాయకులు పాముల ప్రకాష్, కుసుమ శ్రీనివాస్ తదితరులు పరామర్శించినవారిలో ఉన్నారు.

# ఇసుక రిచ్‌ల నుంచి కనీసం వెయ్యి మెట్రిక్ టన్నుల ఇసుకను త్రవ్వకం చేసేలా లక్ష్యనిర్ధేశం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రతి రోజు ఇసుక రిచ్ ల నుంచి కనీసం వెయ్యి మెట్రిక్ టన్నుల ఇసుకను త్రవ్వకం చేసేలా బోట్స్ మ్యాన్ సొసైటి లకు లక్ష్యాలను నిర్దేశించి, ఇసుకను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వినియోగదారునికి సక్రమంగా ఇసుకను అందుబాటులో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే డిసిల్టేషన్ పాయింట్స్ ను బోట్స్ మ్యాన్ సొసైటి లకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. చిన్న రీచేస్ నుంచి 1000 మెట్రీక్ టన్నులు, పెద్ద రేచేస్ నుంచి 2500 నుంచి 3 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను ప్రతి రోజు అందుబాటులో ఉంచేలా త్రవ్వకాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే తొలి దఫాలో 44 బోట్స్ మ్యాన్ సొసైటి లకు అనుమతులు ఇవ్వగా, రెండు దశలో మరో 74 సొసైటి లకి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. కొత్తగా గుర్తించిన 74 బోట్స్ మ్యాన్ సొసైటి లకి రిచ్ ల కేటాయింపు జరపాలన్నారు. జిల్లాలో గుర్తించినా 17 ఓపెన్ రీచ్ లలో నీటి నిలువలు ఉండడం వల్ల ఇంకా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని, వాటిలో 16 ఓపెన్ రీచ్ లకి డి ఎల్ ఎస్ సి అనుమతులు జారీ చేశామని అధికారులు తెలిపారు. అవి అందుబాటులోకి వస్తే 11 లక్షల 88 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులోనికి , రానున్న రెండు మూడు రోజుల్లో వాటి ద్వారా కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు ఇసుక రీచ్ స్థాయి కి అనుగుణంగా త్రవ్వకాల కోసం లక్ష్యం నిర్దేశిస్తూ ఆదేశాలు జారీ



చేస్తామన్నారు. జిల్లాలో ప్రస్తుతం తొమ్మిది డి సిల్టేషన్ పాయింట్స్ వాడపల్లి, ఔరంగబాద్ , ఔరంగబాద్-2 , ఏరినమ్మ , కొవ్వూరు , దొండగుంట రేవు, ధవళేశ్వరం రెండు పాయింట్స్, రాజమహేంద్రవరం అర్బన్ (కోటిలింగాల రేవు) లలో ఇసుక అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఆయా రీచ్ పాయింట్స్ సమీపంలోని సచివాలయం ద్వారా ఆఫ్ లైన్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఆయా సచివాలయంలో జారీ చేసే పర్మిట్ పత్రాలు, ట్రక్కు షీట్ అనుసరించి, రీచ్ లలోకి అనుమతించ నున్నట్లు కలక్టర్ పేర్కొన్నారు. ఏ రీచ్ ఏ సచివాలయంకు అనుసంధానం చేయ్యడం జరిగిందో ప్రముఖంగా ప్రదర్శించాలన్నారు. సీజ్ చేసిన, ఇసుక నిలవ ఉంచిన పాయింట్స్ లో అందుబాటులో ఉండే ఇసుకను ఆఫ్ లైన్ విధానంలో ప్రభుత్వ పనులకు జరిపే కేటాయింపు లకి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. వినియోగదారుడికి ఎటువంటి ఆటంకం లేకుండా ఆన్లైన్ లో సరఫరా పై దృష్టి పెట్టాల్సి ఉందని, సాంకేతిక పరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ప్రభుత్వ ప్రాధాన్యత ఇచ్చే ఇళ్ళ నిర్మాణం కోసం, పంచాయతీ రాజ్, ఆర్ఎంసి., ఆర్ అండ్ బి, విద్యుత్తు తదితర శాఖలకు అవసరమైన ఇసుక అందుబాటులో ఉంచాల్సి ఉంటుందన్నారు. హౌసింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇళ్ళ నిర్మాణాలు పనులకి, విద్యుత్, త్రాగునీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ఆర్డీవో లు ప్రత్యేక పర్యవేక్షణా చేపట్టాలని ఆదేశించారు. ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లర్ల బ్లాక్ లిస్ట్ లో పెట్టడం జరుగుతుందని మిల్లర్ల కు తెలియ చేయాలన్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో బ్యాంకు గ్యారంటీ జమ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ కు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని కోరడం జరిగింది.

ఈ టెలి కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో జి నరసింహులు, ఆర్డీవోలు ఆర్. కృష్ణ నాయక్, రాణి సుస్మిత, మైన్స్ ఏడి డి. ఫణి భూషణ్ రెడ్డి, ఎస్ ఈ ఇరిగేషన్ జి. శ్రీనివాస రావు, జిల్లా రవాణా అధికారి ఆర్ . సురేష్, ఎస్ ఈ విద్యుత్ కె. తిలక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రాయుడు మోజేష్ బాబు పుట్టినరోజు వేడుకలు



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సుబ్బయ్య హొటల్ పక్కన ఉన్న దొమ్మేటి వెంకటరెడ్డి శెట్టిబలిజ కమ్యూనిటీ భవనం నందు కాకినాడ జిల్లా శెట్టిబలిజ సంక్షేమ సంఘం చల్లంగి వేణుగోపాల్ సంఘ పెద్దల ఆధ్వర్యంలో రాయుడు మోజేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. పలువురు మాట్లాడుతూ మోజేష్ బాబు 20 సంవత్సరాలుగా నిత్యం నిరుపేదల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారని, ఇంకా మరిన్ని నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. అలాగే అగ్రవర్ణ కుల పార్టీలవాళ్లు శెట్టిబలిజలకు 2024 ఎలక్షన్లో ఎమ్మెల్యే ఎంపీ టిక్కెట్లు ఇవ్వకుండా మొండిచేయి చూపించారని, ఎలక్షన్ ముందు ఓట్లు వేసే యంత్రాలుగా తయారుచేసి నెగ్గిన తర్వాత శెట్టిబలిజలను కూరలో కరివేపాకు లాగా తీసి పడేస్తున్నారని, శెట్టి బలిజలపై అగ్రవర్ణ పార్టీల కులాల వాళ్ళు దాడులు చేయడాన్ని పలువురు ఖండించారు. ఇకనైనా శెట్టిబలిజలంతా గ్రామ గ్రామాల్లో మున్సిపాలిటీ వార్డులో మండలాల్లో నియోజవర్గంలో జిల్లాలో రాష్ట్రంలో ప్రతి చోటా కార్తీక వనభోజనాలు ద్వారా మీటింగులు పెట్టి ఇండియా అంతా 2027 సంవత్సరంలో జమిలి ఎలక్షన్లో ప్రతి నియోజకవర్గంలో శెట్టిబలిజ మన సంగీలు అంతా ఇండిపెండెంట్లుగా నిలబెడతామని వాళ్లకి ఓట్లు వేసి నెగ్గించుకొని మనం అంటే ఏంటో ఈ అగ్రవర్ణ పార్టీలకు మన ఓటు విలువ అంటే చూపించి అగ్రవర్ణ పార్టీ లను ఇంటికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లంగి వేణుగోపాల్, కాకినాడ జిల్లా శెట్టిబలిజ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు; చల్లంగి వీరబాబు రెడ్డి పల్లవ రాజు, గుత్తుల శ్రీనివాసు, మాజీ ఎక్స్ఛంజి సిఐ భీమరాజ్, వాసంశెట్టి అంజిబాబు, పంపన బుజ్జి, కర్రి శివరామకృష్ణ, కుడుపూడి వెంకటలక్ష్మి, రాయుడు దుర్గ, తుట్ట లీలావతి, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## విశ్వనాధం మృతికి మండల ఆదిశైవ అర్చక సంఘం సంతాపం



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** శైవాగమ పండితుడు విశ్వనాధం మృతికి మండల ఆదిశైవ అర్చక సంఘం సంతాపం తెలిపింది. అంబాజీపేట మండలం గంగలకుర్రులో వేంచేసి ఉన్న శ్రీ ఉమా పార్వతీ సమేత చెన్నమల్లేశ్వర స్వామి ఆలయ అర్చకులు పూజ్యం విశ్వనాధం (95) గంగలకుర్రు లోని ఆయన స్వగృహంలో శివ సాయుజ్యం పొందారు. విశ్వనాధం కోనసీమలోనే ప్రముఖ శైవాగమ పండితులుగా, ఆదిశైవ శివాచార్య బిరుదాంకితులుగా పేరుగాంచారు.

ముఖ్యంగా శైవాగమ పరీక్షాధికారిగా పలుమార్లు వ్యవహరించారు. కోనసీమలోని ప్రముఖ శివాలయలలో కళ్యాణోత్సవాలను ఎన్నో ఏళ్లపాటు నిర్వహించారు. ముఖ్యంగా ఎంతో మంది శిష్యులకు అర్చక విధానాన్ని బోధించారు. నేడు కోనసీమ వ్యాప్తంగా ఉన్న శైవాలయాల్లో విశ్వనాధం శిష్యులు విధులు నిర్వహిస్తున్నారు. విశ్వనాధం భార్య సీతామహాలక్ష్మి గతంలోనే మృతి చెందారు. కాగా విశ్వనాధానికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. విశ్వనాధం మృతికి మండల ఆదిశైవ అర్చక సంఘం సంతాపం తెలిపింది.


## తైక్వాండో పోటీల్లో బంగారు పతకాన్ని సాధించిన పితాని భార్గవి శ్రీకళ



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ తైక్వాండో పోటీల్లో నందంపూడికి చెందిన అమలాపురం ఎస్.కె.బి. ఆర్. కళాశాల బీఎస్సీ విద్యార్థిని పితాని భార్గవి శ్రీకళ బంగారు పతకాన్ని సాధించినట్లు సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు తెలిపారు. కాకినాడలో అన్నవరం సత్యవేది డిగ్రీ కళాశాలలో ఈ నెల 23న యూనివర్శిటీ తైక్వాండో పోటీలు జరిగాయన్నారు. అండర్-19 మహిళా విభాగంలో అత్యంత ప్రతిభ కనబర్చి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారన్నారు.

బంగారు పతకాన్ని సాధించిన భార్గవి శ్రీకళను ఎంఈఓలు కె.వెంకటేశ్వరరావు. మోకా ప్రకాష్, హెచ్ఎం కదలి సాయిరామ్, పీఈటీ కె.ఆదిలక్ష్మి, పీడీ అందె సూర్యకుమారి, విద్యా కమిటీ చైర్మన్ త్రిమూర్తులు, వైస్ చైర్మన్ బండారు అమ్మాజీ, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు అభినందించారు.

## బదిలీపై వెళ్ళిన అధికారులకు సన్మానం



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘంలో గురువారం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో ఛైర్‌పర్సన్ బొద్దు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్‌ల అధ్యక్షతన ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా పెద్దాపురం పురపాలక సంఘంలో వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తూ పలు పురపాలక సంఘాలకు బదిలిపై వెళ్ళిన ఉద్యోగులను సన్మానించారు.

దీనిలో భాగంగా డిఇ ఆదినారాయణను, సి1 బత్తుల రవి, సి2 ప్రసాద్, కిరణ్, బయ్యా ప్రకాష్‌లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, ఆర్వో వేదుల చంద్రశేఖరం, డిఇ ప్రకాశరావు, మేనేజర్ యు.జ్యోతిరాణి, ఏఇ జీవకృష్ణప్రసాద్, టిపిఓ చింతా ఫణికుమార్, ఆర్ఐ గంగాధరరావు, ఎస్సై ఆదినారాయణరావు, పలువురు మున్సిపల్ అధికార్లు, సిబ్బంది, తదితరులు వీరిని సన్మానించినవారిలో ఉన్నారు.

## శ్రమిద్దాం.. ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలుపించుకుందాం

**- కాకినాడ సిటీ నియోజకవర్గం కూటమి విస్తృత స్థాయి సమావేశంలో కొండబాబు & రాంభూపాల్ రెడ్డి**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** రానున్న ఉమ్మడి తూర్పు - పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి అఖండ విజయం చేకూర్చేందుకు ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో శ్రమించాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయలసీమ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ఓటరు నమోదు తదితర అంశాలపై కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు అధ్యక్షతన కాకినాడ సిటీ నియోజకవర్గ ఎన్డీయే కూటమి విస్తృతి స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు మరియు రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ తోట సుదీర్, బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరు రామ్ కుమార్, ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తదితరులు ప్రసంగించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా తేడా ఉంటుందని, గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేసినప్పటికీ పట్టభద్రులు మళ్లీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు అయిన తరువాత ఆ ఓటు రద్దవుతుందని, ఆ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఖచ్చితంగా డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు కావాల్సి ఉంటుందన్నారు. 2018లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల జాబితా, ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల జాబితా, ప్రజా సాధికార సర్వే జాబితా గ్రాడ్యుయేట్ ఓటర్లను గుర్తించేందుకు ఉపయోగపడుతుందన్నారు. 90 శాతం మంది గ్రాడ్యుయేట్లు కూటమికి అనుకూలంగా ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకుని గ్రాడ్యుట్స్ ఓటు నమోదు చేయించి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తలాటం సత్య, పెంకే శ్రీనివాస్ బాబా, నాగిడి నాగేశ్వరరావు, అడబాల సత్యనారాయణ, పెసింగి ఆదినారాయణ, గ్రంధి నారాయణరావు, సుంకర తిరుమల్ కుమార్, కొండమూరి సత్యనారాయణ, బిజెపి నాయకులు కొండేటి గంగాధరం, హరి రామ ప్రసాద్, కర్రి పాపారావు, గాలిదేవర శేఖర్, దొడ్డి వీరేంద్ర, జనసేన నాయకులు అట్ల సత్యనారాయణ, పి.రాజేశ్వరి, లీల, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రబ్బరు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**- ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో రబ్బరు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. మారేడుమిల్లి మండలం పందిరిమామిడి కోట గ్రామంలో రబ్బరు రైతులతో ప్రాజెక్ట్ అధికారి సింహాచలం గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ మారేడుమిల్లి, వై.రామవరం మండలాల పరిధిలో రబ్బరు సాగుకు అనువైన ప్రాంతాలు గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. రబ్బరు మొక్కలు వేసుకునే రైతులకు ఐటీడీఏ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి రబ్బరు మొక్కలు అందజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఇంకా దరఖాస్తు చేసుకున్న వారికి రబ్బరు మొక్కలు సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. రబ్బరు మొక్కలు వేసుకున్న రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా రబ్బరు మొక్కలు సంరక్షణ కొరకు పనులు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో రబ్బరు మొక్కలు వేసుకున్న రైతులు రానున్న రోజుల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

రబ్బరు మొక్కల సాగుపై గిరిజన రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం రబ్బరు పాలు ద్వారా ఏ విధంగా ప్రాసెస్ చేయుచున్నది ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ పర్యటనలో ఐటీడీఏ పీవో వెంట ఐటీడీఏ ప్రాజెక్ట్ హార్టికల్చర్ అధికారి చిట్టిబాబు, టీఎన్ఎస్ఎఫ్ నేత పల్లాల రాజ్ కుమార్ రెడ్డి, గొర్లె అనిల్ ప్రసాద్, రబ్బరు రైతులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా రేపటి నుంచి డీఎస్సీ ఉచిత కోచింగ్



జగ్గంపేట,మేజర్‌న్యూస్ : జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఈనెల 25వ తేదీ నుంచి జగ్గంపేట నియోజక వర్గంలో డీఎస్సీకి ప్రిపేర్ అయ్యే వారందరికీ ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తెలిపారు. గురువారం జగ్గంపేట టిడిపి కార్యాలయంలో మీడియాసమావేశం నిర్వహించారు.

సమావేశంలో జ్యోతుల నవీన్ మాట్లాడుతూ టెట్ పరీక్షలకు 60 రోజులపాటు ఉచిత కోచింగ్ ఇచ్చామని ఇప్పుడు డీఎస్సీకి 110 రోజులు కోచింగ్ ఇస్తామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ పోటీ చేస్తున్నారన్నారు.

డిగ్రీ చదివి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. జగ్గంపేట నియోజకవర్గ పరిధిలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆడపిల్ల పెళ్లికి రూ. 20వేలు పెళ్ళికానుక చెక్కు అందజేస్తున్నామన్నారు. పార్టీలు, కులాలకు అతీతంగా అర్హులందరికీ పెళ్లి కానుక అందిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణి బాబు, తోలేటి సూర్యనారాయణ, నీలం చక్రధరు ఉన్నారు.

## సభ్యత్వ నమోదుపై పెరవలి మండలం తెదేపా సన్నాహక సమావేశం



పెరవలి, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 26వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పై సన్నాహక సమావేశం పెరవలి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అక్టోబర్ 24 వ తేదీ గురువారం పెరవలి గ్రామంలో ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో 26 వ తారీఖున రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం గ్రామాలలో ఏ విధంగా చేయాలి అని నాయకులుచర్చించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అతికాల శ్రీను నిడదవోలు నియోజకవర్గం ఐటీడీపి అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు రాజమండ్రి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొడ్డు రామాంజనేయులు నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు సలాది కృష్ణమూర్తి నియోజకవర్గం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బర్రె దొరస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ వాకలపూడి వీరాజు, ఎంపిటిసి సభ్యురాలు రాపాక ప్రమీల కుమారి పెరవలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాణిక్ రెడ్డి మురళీకృష్ణ మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అస్సాగో ఇండస్ట్రీ సమస్య పరిష్కారం కోసం " సమస్య పరిష్కార కమిటీ"



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : అస్సాగో ఇండస్ట్రీ సమస్య పరిష్కారం కోసం " సమస్య పరిష్కార కమిటీ"ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియచేశారు. గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో పరిశ్రమలు, పర్యావరణ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గుమ్మళ్ళ దొడ్డి - అస్సాగో ఇథనాయిల్ ఇండస్ట్రీస్ ద్వారా ఉత్పన్నం అయిన సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీ సారించి సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతోందనీ పేర్కొన్నారు. ఇందు కోసం సమన్వయ శాఖల అధికారులు, గ్రామస్తులు, అస్సాగో పరిశ్రమ ప్రతినిధులతో కూడి

"సమస్య పరిష్కార కమిటీ" ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారుల కమిటిలో రెవిన్యూ , పరిశ్రమలు, పర్యావరణ. తదితర శాఖల అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. కమిటి సభ్యులు పరిశ్రమలో కాలుష్య ప్రభావం, స్థానిక యువతకి ఉపాధి అవకాశాలు, గ్రామస్తులు పేర్కొన్న అభ్యంతరాలు పై అధ్యయనం చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం అధికారులతో కూడిన బృందం క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాజమండ్రీ ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్ , ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్ బి ఎస్ శంకర రావు , ఇండస్ట్రీస్ ప్రమోషనల్ అధికారి ప్రదీప్ కుమార్‌లు పాల్గొన్నారు.

## మండలంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు వేగవంతం



– జెఇ సతీష్ కుమార్

పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్: పెద్దాపురం మం డలంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నట్లు ఎంజిఎన్ఆర్ ఇజియస్ జెఇ వి.సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జెఇ సతీష్‌కుమార్, ఇన్‌చార్జి ఎపిఓ సుధీర్‌లు తెలుపుతూ పెద్దాపురం మండలంలోని ఇంకుడుగుంతల నిర్మాణాలు చేపట్టేందుకు పంచాయ తీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు ఇంకుడు గుంతల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఒక్కో నిర్మాణానికి ఉపాధి హామీ నిధుల నుంచి రూ.6వేలు అందజేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇప్పటివరకు 243 ఇంకుడుగుంతలను పరిశీలించి, వాటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ జట్టుకు మెర్లపాలెం విద్యార్థులు ఎంపిక



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని మెర్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌కి చెందిన ఏడుగురు విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్.శ్రీహరి, ఫిజికల్ డైరెక్టర్ ఎస్.శ్రీకాంత్ తెలిపారు. అండర్ 17 విభాగంలో రంకిరెడ్డి కళ్యాణి రేవతి, చింతల అనూష, పెదగోపు బాల సురేష్, అనిల్ కుమార్ ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో బందెల లక్ష్మీపతి, తోట మహాలక్ష్మి, చిన్నం దుర్గా లావణ్య (స్టాండ్ బై) ఎంపిక కాగా, అండర్ 19 విభాగంలో బొలిశెట్టి ఇందు లు ఎంపిక అయ్యారని వివరించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను గ్రామ సర్పంచ్ మెర్ల రాము, పాఠశాల ఎస్.ఎం.సి. చైర్మన్ పువ్వల లక్ష్మీనారాయణ నాగరాజు, ఎంపీటీసీ మెర్ల వీరబాబు, పలువురు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియచేశారు.

# వ్యవసాయం చేసే కౌలు రైతులకు నూటికి నూరు శాతం ప్రయోజనం నూతన చట్టం ఉండాలి

**–నూతన చట్టంలో కౌలు రైతులకు "రైతు సాగుకార్డు (ఆర్సీసి)జారీ**
**–ఆంధ్రప్రదేశ్ సాగుదారుల హక్కుల చట్టం,**
**2024పై చర్చ వేదికలో ముఖ్య అతిథిగా కలెక్టర్ ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** భూయజమాని యొక్క పట్టాదారుల హక్కులకు ఎటువంటి భంగంకలుగకుండ,ప్రత్యక్ష లేదాపరోక్ష అనుమతి తో పంటలు పండించే రైతులకు సాగు హక్కు కార్డును వ్యవసాయ శాఖ ద్వారా అందించే క్రమంలో ఆంధ్రప్రదేశ్ నూతన సాగుదారుల హక్కుల చట్టం 2024 యొక్క ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో వ్యవసాయశాఖఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ నూతన సాగుదారుల హక్కుల చట్టం2024 అమలుపై సూచనలను సలహాలను స్వీకరించడం కోసం ప్రాంతీయ సదస్సునుకౌలు రైతులు, భూయజ మానులు, వ్యవసాయశాఖ, బ్యాంకర్స్ తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూగతంలో రూపొందించిన కౌలు దారు చట్టాల్లో లోపాలని అధిగమించి, నూరుశాతం కొత్త చట్టం అమలు ప్రయోజనం చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింద న్నారు. అందుకోసం కౌలు రైతులు, వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు తో కూడిన వేదికగా మీ నుంచి సలహాలు సూచనలను కోరడం జరిగిందన్నారు. వాస్తవంగా భూమిపై సాగు చేసే రైతులకు ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుండి పంట రుణాలు పొందేందుకు, ఇన్పుట్ సబ్సిడి, పంటల బీమా,నగదు బదిలీ పథకాలు, వంట ఉత్పత్తుల సేకరణ, వంట




నష్ట పరిహారం మరియు ఇతర పథకాల ప్రయోజనాలను అందించడం ధ్యేయంగా నూతన చట్టం ద్వారా వీలు కల్పించడం జరుగుతుందన్నారు. పథకాల ప్రయోజనాలు అర్హులైన సాగుదారులకు చేరేలా చూసేందుకు, దానికి సంబంధించిన వివిధ అంశాలను, అనుసంధానించ బడిన అంశాలకు పొందుపరచడంకోసం ఈ వేదిక ద్వారా చర్చించి మీ సూచనలు,సలహాలు స్వీకరించడం జరిగిందన్నారు. చట్టం అమలు నుండి, సాగుదారుహక్కు కార్డు అవసరమయ్యే ప్రతి భూమి సాగుదారు, సంబంధిత భూమికి గుర్తింపు పొందిన సాగుదారులు రిజిస్టర్లో తన పేరును నమోదు చేయడానికి సూచించిన విధంగా నిర్దేశిత వ్యవధిలో దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ఆంధ్రప్రదేశ్ సాగుదారుల హక్కుల చట్టం2024 ఏమేమి లోపాలు నున్నాయి వాటిని ఏ విధంగా ఆధిగమించాలనే అంశంపై మీయొక్క సలహాలు సూచనలు ఎంతో అవసరమన్నారు. కౌలు దారునికి గతంలో తహసీల్దార్ రెవెన్యు విభాగం ద్వారా గుర్తింపు ఇచ్చేవారమన్నారు. నూతనచట్టంలో వ్యవసాయ శాఖ అధికారి ఇస్తారన్నారు. అందులో భాగంగానే ఈచట్టాన్ని వ్యవసాయ శాఖ పరిధిలోనికి తీసుకురావడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసినపుడు సంబంధిత కౌలుదారుడుని సాగు చేసే వ్యక్తిగా గుర్తిస్తామన్నారు.కౌలు రైతులకు బ్యాంకర్స్ నుంచి రుణసాయం మంజూరు సమయంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాన్నారు. షార్ట్ టర్మ్‌లోన్ ఆసమయంలో సేద్యపు భూమి ఎవరి అదీనంలో ఉంటోందోవారేషార్ట్‌టర్మ్‌లోన్‌కు అర్హులన్నారు.అదే దీర్ఘకాళిక రుణాలకు సంబంధించి భూ యజమాని సర్వే నంబర్స్ ప్రకారం దీర్ఘకాళిక రుణాలనుపొందవచ్చునన్నారు. కౌలు రైతుగా గుర్తించినవారికి అన్నదాత సుఖీభవతో పాటు ఎరువులు, విత్తనాలు పురుగు మందులు, ఇతర ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకే అందజేయాలన్నారు. నూతన చట్టం ద్వారా కౌలు రైతులనుఖరీఫ్‌రబీసీజన్లోమాత్రమే గుర్తిస్తామన్నారు.

వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు వి. శ్రీధర్ మాట్లాడుతూ కష్టపడి సాగు చేసే కౌలు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను వేరొకరికి వెళ్లకుండావారేపొందాలన్నారు.కౌలురైతులను పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో1956,2011,2019లో ప్రభుత్వం చట్టాలను ప్రవేశపెట్టిం దన్నారు.కౌలురైతుకు గుర్తింపునిచ్చేందుకు భూయజమానులు ముందుకు రావడం లేదన్నారు. కౌలురైతులకొరకునూతనంగా తీసు కొచ్చిన చట్టంలో ఏమైనా లోపాలు తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఉపచాలకులు ఎం. పద్మావతి,ఏడిఏ ఎం.గోపాలరావు, డిహెచ్ఓ బి.సుజాత కుమారి తదితరులు పాల్గొన్నారు

## ఈవ్ టీజింగ్ అరికట్టడానికి కళాశాలల వద్ద నిఘా

– సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.అశోక్ కుమార్



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం పట్టణ పరిధిలో అన్ని కళాశాలల వద్ద, పాఠశాలల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేసి నిబంధనలకు విరుద్ధంగా ముగ్గురు నలుగురు యువకులు ఒకే వాహనంపై వేగంగా తిరగటం, ఈవ్ టీజింగ్ పాల్పడడం వంటి నేరాలకు పాల్పడుతున్న యువకులపై మఫ్టీ పోలీసులు నిఘా వుంచి ఆ యువకులను వాహనాలను స్వాధీనం చేసుకున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ కడియాల అశోక్ కుమార్ తెలిపారు.

ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కేఅశోక్ కుమార్ మాట్లాడుతూ యువకుల తల్లిదండ్రులు కూడా కౌన్సిలింగ్ ఇస్తా మని, సరియైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. వీరి కారణంగా పట్టణంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడి పలువురు ప్రమాదాల బారిన పడి గాయాలు పాలవుతు న్నారని అన్నారు. కళాశాల సమయం ముగిసిన వెంటనే ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లిపోవాలని అన్నారు.

అలా కాని పక్షంలో కఠిన చర్యలు ఉంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగవరం ఎస్సై జానీ భాష, ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్, రామచంద్రపురం ఏఎస్ఐ ఆచారి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటును నమోదు చేసుకోండి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటును త్వరితగతిన నమోదు చేసుకోవాలని పిఆర్‌టియు సిపిఎస్ డిస్ట్రిక్ట్ కన్వీనర్ వాకాడ వెంకటరమణ (చిన్ని మాష్టారు) పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ది.6-11-2024వ తేదీతో ఓటరు నమోదుకు గడువు ముగుస్తున్నందున్న ప్రతి గ్రాడ్యుయేట్ తమ అమ్యూలమైన ఓటును నిర్దేశించిన అప్లికేషన్‌తో (పాతవారు కూడా) మరలా కొత్తగా నమోదు చేసుకోవాలని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న ప్రాధాన్యత ను వివరించారు. కాకినాడ రూరల్ మండలంలో గ్రాడ్యుయేట్‌లకు, ఉపాధ్యాయులకు అప్లికేషన్ పంపిణీ చేశారు. ప్రతి గ్రాడ్యుయేట్ తమ సామాజిక బాధ్యతగా తీసుకుని నమోదు చేసుకోవాలని, వారు మరో పదిమందితో నమోదు చేయించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షుడు బొజ్జా మంగారావు, సెక్రటరీ పాటినాటి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు డి.వి.వి.బాపిరాజు, కామేశ్వరరావు పాల్గొన్నారు.

## వృద్ధురాలి ఇంటిని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



**పెదపూడి, మేజర్‌న్యూస్ :** పెదపూడి మండలం దోమాడలో చెరువు గట్టున గత 70 ఏళ్లుగా నివాసం ఉంటున్నా ముస్లిం వృద్ధురాలు షేక్ అమ్మాజీ ఇంటిని అక్రమంగా కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాలు ఆందోళనకు దిగాయి. గురువారం బాధితురాలు అమ్మాజీతో కలిసి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, దళిత ప్రజా చైతన్యం, ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, భారత కార్మిక సంఘాల సమాఖ్య, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నానిర్వహించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అన్యాయంగా రాత్రికి రాత్రే ఇళ్ళను ధ్వంసం చేసి భయభ్రాంతులకు గురి చేసారని భాధితురాలు అమ్మాజీఆరోపించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ పార్టీనాయకులు గుబ్బల ఆదినారాయణ మూర్తి, దళిత ప్రజా చైతన్యం రాష్ట్ర అధ్యక్షులు బుంగ సతీష్ మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా ఈ ఆర్ అండ్ బి స్థలములో పది కుటుంబాలు నివాసం ఉంటున్నరన్నారు. ఇంటి పన్ను, కరెంటు బిల్లు చెల్లిస్తున్నట్లు వివరించారు. ఆర్అండ్‌బి, రెవిన్యూ అధికారులకు ఏవిధమైన అడ్డంకులు లేనప్పటికీ రియల్ఎస్టేట్ వెంచర్ యాజమాన్యం రౌడీలను తీసుకువచ్చి అర్ధరాత్రి దొంగల్లా ఇల్లుని కూల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కూల్చిన చోటనే ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఆర్అండ్‌బి స్థలంలో నివాసముంటున్న 9మంది లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేయాలని, ఇల్లు కూల్చిన గణపతి వెంచర్ అధినేత తుమ్మలపల్లి గోవిందరాజులు అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు. అనంతరం బాధిత కుటుంబం స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్ అతి సమీపంలోనే ఈ సంఘటన జరిగినప్పటికీ పోలీసులు స్పందించకపోవడం తో పోలీస్, రెవిన్యూ అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు అందయాని ఆరోపించారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ ఈ నిరసన శిబిరం కొనసాగుతుందని, జిల్లా నలుమూలల నుంచి వివిధ ప్రజాసంఘాల నాయకులతో నిరసన కొనసాగుతుందని ప్రజా సంఘాలు హెచ్చరించాయి. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు మందపల్లి సత్యనారాయణ, ఐఎఫ్టియు నాయకులు రాగుల రఘువులు, కార్మిక సంఘం నాయకులు బోచ్చా యేసు, రైతు కూలీ సంఘం నాయకులు ఎల్లే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బయోమెథనేషన్ ప్లాంట్ ఏర్పాటు కాకినాడకు గర్వకారణం

**ప్లాంట్ ఏర్పాటుకు భూమి పూజ చేసిన కమిషనర్ భావన,ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :**స్మార్ట్ సిటీ కాకినాడలో తడి చెత్త నుంచి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేసే బయోమెథనేషన్ ప్లాంట్(వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్) నిర్మాణం చేపట్టడం ఓ చరిత్ర అని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ అన్నారు. స్థానిక దుమ్ముల పేటలో రూ.20 కోట్ల నిధులతో ప్రభుత్వ మరియు ప్రైవేటు భాగస్వామ్యంతో రోజుకి 40 టన్నులు సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న బయో-మెథనేషన్ ప్లాంట్ (వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్) నిర్మాణ పనులకు కమిషనర్ భావన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీతో కలిసి భూమి పూజ చేశారు. శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చెప్పినట్టుగా చెత్త నుంచి సంపద సృష్టించేలా తడి చెత్త నుంచి మీథేన్ గ్యాస్‌ను ఉత్పత్తి చేసి భవిష్యత్తులో పైపు లైన్ల ద్వారా, కాకినాడ నగరంలోని వాహనాలకు అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. ఇటువంటి ప్లాంట్ కాకినాడ నగరంలో ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమన్నారు. ప్లాంట్ రోజుకు 40 మెట్రిక్ టన్నుల తడి చెత్తను ప్రాసెస్ చేస్తుందని, ఇది డంపింగ్ యార్డ్ వద్ద వ్యర్థాలను డంపింగ్ సమస్యను పరిష్కరిస్తుందనితెలిపారు.ఈప్రాజెక్ట్ పర్యావరణ కాలుష్యం, కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తుందని వెల్లడించారు. ఘన వ్యర్థాల నిర్వహణ కోసం అందుబాటులో ఉన్న ఉత్తమ పద్ధతుల్లో ఇది ఒకటి అని తెలిపారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ.. చెత్త నుంచి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు కాకినాడనగరంలో ఏర్పాటుచేయడంశుభపరిణామ మన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ కామేశ్వరరావు, ఈఈ మత్స్యరాజు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 'దీపావళి' నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

– సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ






**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో దీపావళి సామాన్లు అమ్మే వ్యాపారులు లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏజెన్సీ మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, డిఎల్‌పిఓ, ఫైర్ సర్వీస్ అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపావళి సామాన్లు అమ్మేవారు ఊరి చివర ఓపెన్ ప్లేస్‌లో అమ్మాలని, దీపావళి షాపులు నియమ నిబంధనలపై సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీ మండలాల పరిధిలోని గ్రామాలలో దీపావళి సామాన్లు అమ్మేవారు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం లైసెన్సులు ఉన్నవారే అమ్మాలని, లేకపోతే ప్రభుత్వ నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీపావళి సామాన్లు అమ్మే ప్రాంతం బహిరంగ స్థలములో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ప్రమాదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. దీపావళి రోజున ఏజెన్సీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిఎల్ పిఓ రఘునందన్, తాసిల్దార్లు సూర్యారావు, కె.సత్యనారాయణ, ఎ.వి.ఎస్. సత్యనారాయణ, బాలాజీ, రామకృష్ణ, ఎంపీడీవోలు యస్.శ్రీనివాసరావు, విశ్వనాథం, శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలు

– సింహవాహనంపై భక్తవత్సలుడు










**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా పేరుగాంచిన శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి 12వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు స్వామివారు సింహవాహనంపై ఆలయ మాడ వీధులలో విహరించారు. పండితులు ఖండవల్లి రాజేశ్వర ప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఉదయం సంకల్పము, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, అష్ట కళశారాధన, మహా స్నపనము, తిరుప్పావడ సేవ, ప్రధాన హెూమములు, దిగ్ దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, సాయంత్రం స్వస్తి వచనము, ప్రధాన హెూమములు, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, రాత్రి యోగనారసింహ అలంకరణతో సింహవాహన సేవ తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్యక్రమాలను తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి కార్యక్రమాలను తిలకించి పులకించారు. ఆలయ పరిసరాలన్నీ భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగాయి. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. స్వామివారికి డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, పారిశ్రామిక వేత్త ముదునూరి రామ్ బద్రిరాజు, నల్ల సర్పంచ్ కాయల జగన్నాథం తదితరులు స్వామివారికి పట్టు వస్త్రాలు అందించారు.అలరించిన తిరుప్పావడ సేవ..బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం నిర్వహించిన తిరుప్పావడ సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పులిహార, పిండి వంటలు, కాయగూరలుతో రూపుదిద్దుకున్న స్వామివారి ఆకృతి అందర్నీ మంత్రముగ్ధుల్ని చేసింది. తిరుప్పావడు తిలకించేందుకు భక్తులు ఎగబడ్డారు. దీంతో అందరికీ స్వామి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం స్వామివారి ఆకృతిని ప్రసాదంగా అందజేశారు.




## బాణాసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరి

– తహశీల్దార్ వెంకటలక్ష్మీ

**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** దీపావళి పండుగ నేపథ్యంలో బాణాసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరి అని తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ సూచించారు. పెద్దాపురం పట్టణం, మండలంలో పలు దుకాణాల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటివరకు పట్టణ పరిధిలో 27, దివిలి 9, జి.రాగంపేట 1, సిరివాడ 1 దుకాణాలు తాత్కాలికంగా ఏర్పాటు చేయడానికి ధరఖాస్తు చేసుకున్నారని, దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారు అగ్నిమాపక, పోలీస్, పొల్యూషన్, శాఖల నుంచి అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా షాపులను ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మందుగుండు సామాగ్రి అక్రమంగా నిల్వ చేసినా, అమ్మినా, తయారుచేసిన, చర్యలు తప్పనవని ఆమె హెచ్చరించారు. దీనిలో భాగంగా పెద్దాపురం పట్టణ పరిధిలో స్థానిక ఇరిగేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో తాత్కలిక దుకాణాలు ఏర్పాటు చేసుకునే ప్రదేశంను ఎస్సై మౌనిక, ఫైర్ శాఖల సిబ్బంది ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. దుకాణదారులకు పలు సూచనలు చేసినట్లు తహశీల్దార్ పేర్కొన్నారు.

## పంటల బీమాపై రైతులుకి అవగాహన కల్పించాలి

– జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రబీ సీజన్ 2024-25 పంటల బీమా పథకంపై రైతులకు అవగాహన పెంపొందించి రైతుల పేర్ల నమోదు చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ 2024-25 పంటల బీమా పథకం అమలు తీరుపై వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ బి.రాజశేఖర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు వ్యవసాయ శాఖ జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో గురువారం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు.అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పంటల బీమా పథకానికి రైతులే స్వచ్ఛందంగా ప్రీమియం చెల్లించాలన్నారు. పంటల బీమా పథకంపై రైతులకు అవగాహన పెంపొందించి రైతుల పేర్ల నమోదు చేసుకునేలా చూడాలని ఆయన తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ నాటికిపంటలబీమా నమోదు ప్రక్రియ ముగించాల న్నారు. సీ.ఎస్.సీ సెంటరు లేదా గ్రామ సచివాలయాలకు వెళ్లి రైతులు తమ ప్రీమియాన్ని చెల్లించవచ్చన్నారు. సీసీఆర్సీ కార్డుదారులకు కూడా లబ్ది చేకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులకు అవగాహన కల్పించడంలో నిర్లిప్తత ఉండరాదన్నారు.ప్రచారకార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలలో ఎస్బీఐ, ఇఫీకో సంస్థ సహకారం ఉంటుందన్నారు. పంటల బీమా పథకానికి రైతులు స్వచ్ఛందంగా వచ్చి ప్రీమియం నగదు చెల్లించవచ్చున్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ మండలం, గ్రామస్థాయిలో వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, ఉద్యానవన శాఖ ఏడీ మల్లికార్జునరావు, సీపీవో పీ.త్రినాథ్, అన్ని మండలాల వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు, లీడ్ బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డులలో పర్యటించిన కమిషనర్



నరసాపురం, మేజర్ న్యూస్ : పట్టణంలోని పలువార్డులలో మున్సిపల్ కమీషనర్ యం.అంజయ్య గురు వారం పర్యటించారు. శాని టేషన్, సచివాల యాలు, డంపింగ్ యార్డ్ తదితర వాటిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శానిటేషన్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ప్రతిరోజు శుభ్రం చేయాలన్నారు. సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కిషోర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.